నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023
SURYAPET
పేజీలు PAGES : 12


స్వరాష్ట్రంలో మహిళా వికాసానికి పెద్దపీట లభిస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మహిళా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయి. సర్కార్ చేయూతతో ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారు. రాజకీయంగా దేశంలోనే తొలిసారిగా స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలే సగం స్థానాల్లో పాలకులుగా ఉండడం విశేషం. ఇక ఇదే సమయంలో ఆడశిశువు పుట్టుక నుంచి వృద్ధాప్యం వరకు వివిధ దశల్లో అండగా నిలిచి, ఆత్మస్థైర్యంతో ముందుకు నడిపించేలా అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయి. తాజాగా సీఎం కేసీఆర్ మరో బృహత్తర మహిళా పథకాన్ని ప్రకటించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ప్రకటిస్తూ అర్హులైన ప్రతి మహిళకు నెలనెలా మూడు వేల రూపాయల జీవన భృతి కల్పించనున్నట్లు వెల్లడించారు. అధికారంలోకి రాగానే విధివిధానాలను రూపకల్పన చేసి పట్టిష్టవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బీపీఎల్ పరిధిలోని లక్షలాది మహిళలకు ప్రయోజనం చేకూరనున్నది. సీఎం కేసీఆర్ ప్రకటనపై మహిళాలోకం హర్షం వ్యక్తం చేస్తున్నది.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్20(నమస్తే తెలంగాణ)



# మహిళలకు వరం సౌభాగ్యలక్ష్మి

## అర్హులకు ప్రతి నెలా రూ. 3వేల జీవన భృతి

- మ్యానిఫెస్టోలో ప్రకటించిన సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలు
- ఉమ్మడి జిల్లాలో సుమారు 10లక్షల మందికి ప్రయోజనం
- ప్రతి నెలా రూ. 300కోట్ల వరకు సర్కారుపై భారం
- హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న మహిళాలోకం

III లో..



# బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

- పేదలకు మేలు చేకూర్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- మరింత అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- నూతనకల్ మండలం మిర్యాలలో ఎన్నికల ప్రచారం ప్రారంభం

6లో..





మిర్యాల గ్రామం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గులాబీ శ్రేణులు, మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

# కాంగ్రెస్ ఒరగబెట్టేదేమీ లేదు

- ఇప్పటివరకు అడ్రస్ లేని ఆ పార్టీ అభ్యర్థి
- బీఆర్ఎస్ పాలనలో రూ.2,150 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- పేదలకు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- విపక్షాల దుష్ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలి
- కోదాడ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, ఎన్నికల ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి

7లో..



కోదాడలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, పక్కన ఎన్నికల ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

# స్వరాష్ట్రంలో అన్ని రంగాల్లో ముందుకు

- అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సంతోషంగా ప్రజలు
- బీఆర్ఎస్‌లో చేరికల సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



8లో..

గరిడేపల్లి : సర్వారంలో గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

# కాంగ్రెస్‌లో బీసీలకు స్థానం లేదు

## బలం లేని ఓల్డ్ సిటీలో టికెట్లు ఇచ్చి 12 ఇచ్చినం అంటే ఎట్ల?

- ఆ పార్టీని కోమటిరెడ్డి లాంటి వాళ్లు కబ్జా చేసిండ్రు
- సీఎం కేసీఆర్ లాంటి గొప్ప వ్యక్తే నన్ను సుధాకరన్నా అని గౌరవించిండు
- విలేకరుల సమావేశంలో చెరుకు సుధాకర్ గౌడ్
- కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన

8లో..



మాట్లాడుతున్న చెరుకు సుధాకర్